నమస్తే తెలంగాణ
# హైదరాబాద్
హైదరాబాద్ - మేడ్చల్
11 హైదరాబాద్, శనివారం 24 ఫిబ్రవరి 2024 HYDERABAD

## మహిళా భద్రతపై నిఘా: డీసీపీ కవిత



సిటీబ్యూరో, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాలలో మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలపై నిఘా కొనసాగుతుందని, వారి అసభ్య ప్రవర్తనను రికార్డు చేసి అరెస్ట్ చేస్తున్నామని హైదరాబాద్ మహిళా సేఫ్టీ డీసీపీ కవిత తెలిపారు. ఇటీవల అరెస్ట్ చేసిన 12 మందికి కోర్టు జరిమానా విధించిందన్నారు. షీ టీమ్ నిరంతరం మహిళా రక్షణ కోసం పని చేస్తుందని, ఇబ్బందులుంటే వెంటనే షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని ఆమె సూచించారు.

## మైనార్టీ ఎంప్లాయీస్ డైరీ ఆవిష్కరణ..



జూబ్లీహిల్స్: తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ డైరీని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్, నాయకులు డాక్టర్ వహీద్ షాహ్, మహమ్మద్ హిదాయత్ అలీ, మహమ్మద్ అరీఫ్, జావేద్ అహ్మద్, షబానా బేగం, యూసు బిన్ నాసర్, సయోదొద్దీన్, ముస్తక్ హుస్సేన్, ఎండీ ఖదీర్, ఎండీ ఖలీల్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చమైన కాంచీపురం
# అద్భుతమైన పట్టువైభవం

కాంచీపురం నుంచి జూబ్లీహిల్స్ వరకు..

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 23: పట్టు చీరలకు మహారాణి కాంచీపురం పట్టు.. పనితనంలో మేటి.. కళాత్మకతలో లేదు సరిసాటి.. నైపుణ్యానికి నిలువెత్తు సంతకం.. వంటి కాంచీపురం సిల్క్స్ మీ అందాన్ని రెట్టింపు చేస్తాయి. విలాసాల వీధుల్లో విహరింపజేస్తాయి. తమిళనాడులోని ఆలయాల నగరం నుంచి.. అందాల విందులు చేసే ఈ పట్టు చీరలు అనేక శతాబ్దాలుగా భారత సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా వర్ధిల్లుతున్నాయి. చెక్కుచెదరని నాణ్యతకు, చిరకాల మన్నికకు ఖ్యాతికెక్కాయి. కాంచీపురం పట్టును ధరించడం తరతరాల తరగని వేడుక. మాటలకు అందని మహత్తరమైన కానుక.

*జూబ్లీహిల్స్‌లోని మంగళగౌరీ గ్రాండియర్.. ఠీవి కీ, హుందాతనానికి నిలయం..!*

'జూబ్లీహిల్స్ కాంచీపురానికి రహదారి..' నినాదంతో ఈ షోరూమ్ హైదరాబాద్‌ను పట్టుచీరల గమ్యంగా తీర్చిదిద్దింది. జూబ్లీహిల్స్‌ను కాంచీపురంగా ఆవిష్కరించింది. అందువల్ల మీరు కాంచీపురం వరకు ప్రయాణించాల్సిన పనిలేదు. జూబ్లీహిల్స్‌లోని మా మంగళ గౌరీ గ్రాండియర్‌లో అడుగుపెడితే చాలు..!

అత్యున్నతస్థాయికి చెందిన సాంస్కృతిక వారసత్వానికి చెందిన కాంచీపురం పట్టును మీకు సమర్పించడాన్ని మంగళగౌరీ గ్రాండియర్ గర్వకారణంగా భావిస్తోంది. అన్ని విధాలుగా సరికొత్తదనాన్ని సంతరించుకున్న ఈ షోరూమ్‌లో విశేషమైన శ్రేణికి చెందిన కళాత్మక పట్టు చీరలు మీ విలాసవంతమైన జీవన శైలికి రెట్టింపు హుందాతనాన్ని తీసుకువస్తాయి. కాంచీపురం పట్టు చేనేత కళాకారుల పనితనంతో పాటు ధర్మవరం, ఆరణి, గద్వాల్, ఉప్పాడ, పోచంపల్లి, మహేశ్వరి, పైథాని, వెంకటగిరి,



ఇక్కత్, పటాన్ పోటాల, కోల్‌కత్తా, కోయంబత్తూర్, బెనారస్, చందేరి వంటి వైవిధ్యభరితమైన శ్రేణులు మీ అభిరుచికి అద్దం పడుతున్నాయి.

మొదటి అంతస్తులో ప్యూర్ ఆరేంజ్, ప్యూర్ ఖాదీ జార్జెట్టా, తాగిల్ జార్జెట్టా, ఆల్ ఫ్లోరల్ పెయింట్స్, బిన్నీ క్రేప్, సిల్క్స్, లీనెస్ జ్యోత్స్, మట్కా సిల్క్స్, ప్యూర్ బండేజ్, ఫ్యాన్సీ పట్టు, ప్యూర్ జరీ కొటాస్, ఫ్యాన్సీ చినియా పట్టు వంటివి అభిరుచికి తగినట్టుగా అందుబాటులో ఉన్నాయి.

MANGALA GOWRI
GRANDEUR

2021 అక్టోబర్ 9న దార్శనికుడు కృష్ణమూర్తి గారిచే నెలకొల్పబడిన మీ 'మంగళ గౌరీ' కంపెనీ సాంప్రదాయక పట్టు వెరైటీలకు పట్టాభిషేకం చేస్తోంది. అసాధారణమైన పరిజ్ఞానాన్ని, పనితనాన్ని, నైపుణ్యాన్ని మేళవించిన పట్టు చీరలను అందించడంలో అగ్రశ్రేణి సంస్థగా మీ అభిమానాన్ని చూరగొంది.

కేవలం రీ టైలర్ స్థాయిని అధిగమించి, సంప్రదాయాన్ని, అధునాతనతనూ మేళవించిన పట్టు వెరైటీలను కంచి చేనేత కళాకారులు విక్రయిస్తున్న ధరలకే మీ కాంచీపురం మంగళ గౌరీ మీకు అందిస్తోంది. ప్రతిపట్టు వెరైటీలో భారతీయ సంప్రదాయాలకు పట్టం కట్టే కాంచీపురం మంగళ గౌరీకి విచ్చేయండి. మీ అభిరుచికి అద్దం పట్టే వైవిధ్యభరితమైన పట్టు రకాలతో మీ సౌందర్యానికి పట్టం కట్టండి. రోడ్డు నంబర్ 36, పిల్లర్ నంబర్ 1628, జూబ్లీహిల్స్.

*సంప్రదాయ విలువలతో కూడిన డిజైన్లతో పాటు అత్యంత అధునాతన జీవన శైలిని ప్రతిబింబించే వినూత్నమైన వెరైటీలు సైతం మంగళ గౌరీ గ్రాండియర్‌లో మీకు అందుబాటులో ఉన్నాయి. అంతేకాదు చేతితో చిత్రించిన కళంకారీ కాంచీపురం చీరలు, ఎంబ్రాయిడరీ పట్టు చీరలు, కంచి టిష్యూ శారీస్, కంచి ప్యూర్ కోరాస్, ఫ్లోరల్ మోటిఫ్స్, మీనా వర్క్ బోర్డర్స్.. ఇలా గుక్క తిప్పుకోలేనన్ని వెరైటీలు మీ ఎంపిక కోసం మంగళ గౌరీ గ్రాండియర్‌లో సిద్ధంగా ఉన్నాయి.*

# అదిరేటి డ్రెస్సు మేమేస్తే..!

**మాఘమాసం ఫ్యాషన్‌లో అమ్మాయిలదే పైచేయి..**

- ఫ్యాషన్‌లో న్యూ జనరేషన్ ప్రయోగాలు..
- ట్రెండ్‌కు తగ్గ డ్రెస్సుల ఎంపిక..
- ఆల్‌టైం ఫేవరెట్‌గా జీన్స్ టీ షర్ట్స్
- వేడుకలు.. పార్టీలకు మాత్రం ప్రత్యేక దుస్తులపైనే ఆసక్తి..
- మగ్గం వర్క్‌పై ప్రత్యేక ఆకర్షణ..
- కలర్ ఫుల్ డ్రెస్సులతో మరింత అందంగా..

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 23: 'మాఘ మాసం ఎప్పుడొస్తుందో..' అని ఒకప్పుడు కాబోయే పెళ్లి కూతుళ్లు కలలు కనేవారు. ఫ్యాషన్ ప్రపంచంలో యువతులు ఈ కలలపై కన్నేస్తున్నారు. మాఘ మాసంలో పెళ్లి కూతురుకు పోటీ ఇస్తూ.. ఫ్యాషన్ దుస్తుల ఎంపికలో చాలామంది యువతీ యువకులు ఈ సీజన్ ట్రెండ్‌ను అనుసరించడానికి మొగ్గు చూపుతున్నారు. మార్కెట్‌లోకి వచ్చిన కొత్త డిజైన్‌లపై ఓ కన్నేస్తున్నారు. ముఖ్యంగా కాలేజీ గర్ల్స్ తమ డ్రెస్సుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరంలో ఫ్యాషన్ డిజైనర్లను సైతం సంప్రదిస్తూ.. ట్రెండ్‌కు అనుగుణంగా ప్రత్యేక దుస్తులను తయారు చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అందంగా కనిపించాలని కోరుకునే ప్రతి అమ్మాయి.. ఈ సీజన్‌లో అందుబాటులోకి వచ్చే సరికొత్త ఫ్యాషన్ దస్తులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. తమ శరీరానికి నప్పే దుస్తులను ఎంచుకోవడంలో ధరలకు వెనుకాడటం లేదు.

### జీన్స్, టీ షర్ట్స్‌కే మొదటి ప్రాధాన్యత..

చదువుకునే కాలేజైనా.. కళ్యాణ వేడుకైనా.. తొలుత అమ్మాయిలు జీన్స్, టీ షర్టులకే జై కొడుతున్నారు. జీన్స్‌ను చాలామంది అమ్మాయిలు ధరిస్తుండటంతో ప్రత్యేక ఆకర్శణలో వెనుకబడుతున్నారు. అయితే, జీన్స్‌లో రిప్ట్ జీన్స్ లేదా టోర్న్ జీన్స్‌తో ప్రత్యేకతను చాటుకోవచ్చని ప్రముఖ డిజైనర్ మౌనిక చెప్పారు. శరీర ఆకృతి ఆధారంగా ఎంపికచేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. టాప్స్ ఎంపికలో ఎక్కువగా డిజైనింగ్ లేకుండా ఉంటేనే సింపుల్ అండ్ స్టైలిష్‌గా ఉంటుందన్నారు. లాంగ్ గౌన్స్ అందరికీ సూట్ అవుతున్నందున క్రాప్‌టాప్స్‌ను ఈ జనరేషన్ అమ్మాయిలు విరివిగా ధరిస్తున్నారన్నారు. ఈ తరహా దుస్తులతో చూపరులను సూపర్బ్‌గా టీజ్ చేయొచ్చు. స్కిన్ ఫిట్ ప్యాంట్‌లు అసమానంగా అంచులను కట్ చేసి ధరిస్తే బాగుంటుందని ఫ్యాషన్ నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా అమ్మాయిల ఎంపికలో పెప్లం టాప్స్ ముందు వరుసలో ఉంటున్నాయి. బాటమ్ ఏదైనా షార్ట్స్, చిక్ ప్యాట్స్, స్కర్ట్స్ అన్నింటి మీద ఇది బాగా నప్పుతుందని చెబుతున్నారు. ఇందులో విభిన్న రకాల స్లీవ్ లెస్‌లు ప్రత్యేక ఆకర్శణతో పాటు ధరించిన వారికి అదనపు అందాన్ని అందిస్తాయి.

### ఫ్యాషన్ డిజైనర్ల వద్దకు విద్యార్థినులు..

ప్రస్తుతం అమ్మాయిలు ఎక్కువగా వెస్టర్న్ స్కర్ట్స్, షార్ట్స్, లాంగ్ డ్రెసెస్‌ను పార్టీలలో ధరించడానికి బాగుంటాయని నిఫ్ట్ కాలేజీ విద్యార్థిని శరణ్య తెలిపారు. చాలా రకాల డిజైన్‌లు మార్కెట్‌లో ఉన్నప్పటికీ.. ఇంకా వెరైటీ కావాలనుకునే వారు ఫ్యాషన్ డిజైనర్లను సంప్రదిస్తే వారికి నచ్చిన విధంగా డిజైన్ చేసి పెడతారని సూచించారు. ఇప్పటికే చాలా మంది విద్యార్థినులు ఫ్యాషన్ డిజైనర్లకు తమ దుస్తులకు సంబంధించిన ఆర్డర్లు ఇస్తున్నారన్నారు.

### ఓవరాల్ అప్పిరియెన్స్ మెరుగు పడాలంటే బ్రైట్ కలర్స్ ధరించాలి..

అమ్మాయిలు ఈవెంట్‌ను బట్టి డ్రెస్సులను ఎంపిక చేసుకోవాలి. షాపుల్లో తరచూ ఉన్న కలర్స్‌పై ఆసక్తి చూపడంలేదు. అమ్మాయిలు ఎప్పుడూ ప్రత్యేకంగా కనిపించాలని అనుకుంటారు. ఒక్కో ఈవెంట్‌కు వైవిధ్యమైన డ్రెస్‌లు వేసుకోవడానికి ఇష్టపడతారు. మేం చాలా మంది విద్యార్థినులకు డిజైనింగ్ వర్క్ చేసి పెట్టాం. వారి అభిరుచికి తగ్గట్టు స్కెచ్ డిజైన్ వేసి చూపిస్తాం. ఈ జనరేషన్‌లో చాలామంది స్టూడెంట్స్ చేనేత దుస్తులను వేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. హ్యాండ్ లూమ్స్‌పై విభిన్న రకాల స్టోన్స్ వేసుకుంటున్నారు. మరికొంత మంది కాటన్స్‌లో కాజువల్స్ తీసుకోవడానికి ఇష్టపడుతున్నారు. మగ్గం వర్క్ చాలా క్రేజ్ సొంతం చేసుకుంది. అందులో పువ్వులు, బొమ్మలు కాకుండా కొంత డిఫరెంట్‌గా మాన్యూర్ డిజైన్స్‌కు మార్పించుకుని ధరిస్తున్నారు. ఫ్రాక్స్, డెనిమ్ జాకెట్, లాంగ్ కుర్తాలు ధరిస్తున్నారు. స్లీవ్‌లెస్ ఫ్రాక్స్, దోతీ పాయింట్, పలాజ, ఓ బేబీవల్ల తదితర వైవిధ్యమైన దుస్తులు ఇప్పుడు ఫ్యాషన్ బుల్‌గా ఉంటున్నాయి.

*- మౌన గుమ్మడి, ఫ్యాషన్ డిజైనర్*

### డ్రెస్‌కు తగ్గ మేకప్ ఉంటే మరింత అందంగా..

మేం డ్రస్సుల ఎంపికలో చాలా కష్టపడుతామనేది నిజం. నచ్చిన దుస్తులను కొనడానికి కనీసం పది నుంచి పదిహేను షాపులు తిరుగుతాం. ధరిస్తే బాగా అనిపిస్తుందా..? లేదా..? అనేది ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాం. డ్రెస్ కొనగానే మా షాపింగ్ పూర్తవదు. వాటికి మ్యాచింగ్ వస్తువులు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఫుట్‌వేర్స్, ఇయర్ రింగ్స్ తదితర యాక్సరీస్ కొనాల్సిందే. హ్యాండ్‌బ్యాగ్ కూడా మ్యాచింగ్ తీసుకోవడానికి ప్రయత్నిస్తాం. అందులోనే మేకప్ కిట్ పెట్టుకోవడానికి వీలు ఉంటుంది. అయితే, ప్రతిరోజు వెరైటీగా విభిన్న రకాల డ్రెస్‌లు వేసుకోవడమంటే చాలా కష్టం. డ్రెస్‌కు తగ్గట్టుగా మేకప్ చేసుకుంటే మరింత అందంగా కనిపించే వీలు ఉంటుంది. మారుతున్న ఫ్యాషన్‌కు అనుగుణంగా డ్రెస్‌ల ఎంపిక ఉండేలా చూసుకుంటాం.

*- పల్లవి*

